

నగర పాలక సంస్థ కార్యాలయ భవన ప్రారంభోత్సవం జరిగి సంవత్సరం అయిన సందర్భంగా కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మేయర్ పునుకొల్లు నీరజ, చిత్రంలో మంత్రి పువ్వాడ (వార్త 2లో)



మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
ఆదివారం | 11 | జూన్ | 2023 | పేజీలు : 7

## లక్ష గొంతుకల రణన్నినాదం

# 'సిపిఐ ప్రజా గర్జన'




**నేడు సింగరేణి పుట్టినిల్లు కొత్తగూడెంలో భారీ బహిరంగ సభ**
**హాజరు కానున్న జాతీయ కార్యదర్శి డి.రాజా**
**భవిష్యత్ కార్యాచరణపై దశ, దిశా నిర్దేశం**
**లక్ష మంది జనసమీకరణకు విస్తృత ప్రచారం**
**సత్తా చాటనున్న కూనంనేని**

**ఖమ్మం, జూన్ 10(మనం బ్యూరో) :**
సిరుల తల్లి సింగరేణికి పుట్టినిల్లు అయిన కొత్తగూడెంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆదివారం ప్రజా గర్జన సభ నిర్వహించనుంది. ఈ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి డి.రాజా హాజరు కానున్నారు. లక్ష మంది జనసమీకరణే లక్ష్యంగా నెల రోజులుగా సిపిఐ శ్రేణులు పని చేసిన నేపథ్యంలో నేడు జరుగనున్న సభ ఆ పార్టీ భవిష్యత్ కార్యాచరణ దశ, దిశ నిర్దేశం చేయనుంది. అదే సందర్భంలో రాజకీయ వేడిని పుట్టించనుంది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి భారీ బహిరంగ సభ కావడం, అందులోనూ స్వస్థలంలో జరుగనుండడంతో సభపై అన్ని రాజకీయ పార్టీలు కన్నేసినట్లు తెలుస్తోంది.

కేంద్రంలో బిజెపి ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ఇటు రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం నెల రోజుల పాటు సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల గ్రామాల్లో యాత్రలు జరిగాయి. ఏప్రిల్ 14న ప్రారంభమైన ఇంటింటికి సిపిఐ కార్యక్రమం మే 15 వరకు 4లో..

### సచ్చీలతతో కూడిన ప్రజాపోరాటాలు : కూనంనేని



ప్రజల పక్షాన సిపిఐ సచ్చీలతతో కూడిన ప్రజాపోరాటాలను నిర్వహిస్తోంది. అదే సందర్భంలో పార్టీ విస్తృతి కోసం విశేష కృషి జరుగుతోంది. ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ తమ కర్తవ్యాన్ని నెరవేరుస్తున్నాం. డబ్బు రాజకీయాలకు కాలం చెల్లేరోజు రాక తప్పదు. సింగరేణి, రైతులు, ఉద్యోగ, కార్మిక వర్గాలు, దళితులు, గిరిజనుల సమస్యల పరిష్కారానికి పని చేస్తున్నాం. అందుకే ప్రజా గర్జన సభను విజయవంతం చేయాలని కోరుతున్నాం.

## తెలంగాణ పోలీసింగ్ వ్యవస్థ దేశానికే రోల్ మోడల్

**- ఫ్రెండ్లీ పోలీసింగ్, అధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో ప్రజలకు మెరుగైన సేవలు**
**- షీ టీమ్, భరోసా సెంటర్ల ఏర్పాట్ల ద్వారా మహిళాలకు భద్రత**
**- రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ భవనం ప్రారంభోత్సవంలో హోంమంత్రి మహమూద్ ఆలీ, రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**






**ఖమ్మం, జూన్ 10(మనం బ్యూరో) :** తెలంగాణ పోలీసింగ్ వ్యవస్థ దేశానికే రోల్ మోడల్ అని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ అన్నారు. ఖమ్మం పోలీసు కమిషనరేట్ పరిధిలోని రూరల్ డివిజన్ రఘునాథపాలెం మండలంలో 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని, మరో 50 లక్షలతో నిర్మించిన తహశీల్దార్ కార్యాలయాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్‌తో కలసి రాష్ట్ర హోంశాఖ మంత్రి శనివారం ప్రారంభించారు.

వివరాలు మెయిన్ పేజీలో...

## వేయి కిలోమీటర్లు ముగిసిన భట్టి పాదయాత్ర

**జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సంబరాలు**
**సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్కకు అభినందనలు**
**25న ఖమ్మంలో ముగియనున్న పాదయాత్ర**
**ఖమ్మం డిసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

**ఖమ్మం, జూన్ 10(మనం బ్యూరో) :** మధిర శాసన సభ సభ్యులు, సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజక వర్గం పిప్పిరి మండలం నుండి మొదలుపెట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర విజయవంతంగా వేయి కిలోమీటర్లు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో శనివారం సంబరాలు మిన్నంటాయి. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. . ఖమ్మం జిల్లా వ్యక్తిగా సిఎల్పీ హోదాలో భట్టి విక్రమార్క రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేయడం జిల్లాకే గర్వకారణమని అన్నారు.

వివరాలు మెయిన్ పేజీలో...

# హైదరాబాద్ తర్వాత ఖమ్మం

## అభివృద్ధిలో దూసుకుపోతూ ఇతర నగరాలకు ఆదర్శం
## రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
## కార్పొరేషన్ కార్యాలయ భవనం ప్రారంభమై ఏడాది పూర్తి



**ఖమ్మం, జూన్ 10(మనం బ్యూరో) :** హైదరాబాద్ నగరం తర్వాత, ఖమ్మం నగరం అభివృద్ధిలో దూసుకుపోతూ, ఇతర నగరాలకు ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర రవాణా శాఖామాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శనివారం నగర పాలక సంస్థ కార్యాలయ భవన ప్రారంభోత్సవం జరిగి సంవత్సరం అయిన సందర్భంగా కార్యాలయంలో కేక్ కోసి, సంబురాలు జరుపుతున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పారిశుద్ధ్య విషయంలో నగరం ఎంతో ప్రగతి సాధించిందన్నారు. సాంకేతికంగా ఎంతో ముందుకు వెళ్లినట్లు, మార్కెట్లు, డ్రైనేజీలలో కొత్త పుంతలు తొక్కినట్లు ఆయన తెలిపారు. గతంలో చెత్తకుప్పలు కనపడేవని, ఇప్పుడు ఎక్కడా చెత్తకుప్పలు లేకుండా పకడ్బందీ చర్యలు చేపడుతున్నారని అన్నారు. మేయర్, కమీషనర్ లు సమన్వయంతో, ప్రతి విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గకుండా, అభివృద్ధి లో రాజీలేకుండా ముందుకు సాగుతున్నారన్నారు. ట్యాక్సుల వసూలు, అభివృద్ధి పనులు, కార్పొరేషన్ కి ఏం కావాలో అవి మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టారన్నారు. అద్దె ట్రాక్టర్ ల స్థానే క్రొత్త ట్రాక్టర్ ల కొనుగోలు చేసినట్లు, నగర పాలక కు క్రొత్త వాహనాలు సమకూర్చుకున్నట్లు ఆయన తెలిపారు. టీఎస్ బి-పాస్ ప్రవేశపెట్టి, సాంకేతికంగా ఎంతో ముందుకు వెళ్లారని మంత్రి అన్నారు. వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ల అభివృద్ధి, వాటిని ప్రజల్లోకి విస్తృత ప్రచారం కావించారన్నారు. నగరం, అన్ని రంగాల్లో ఇతర నగరాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. కార్యక్రమం లో మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డిప్యూటీ మేయర్ పాతిమా జోహారా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తలసీమియా వ్యాధి నివారణకు సహకారం అందించిన కలెక్టర్

**భద్రాచలం ,జూన్ 9( మనం న్యూస్ ) :** భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో గిరిజనులలో తలసీమియా, సికిల్ సెల్ అనేమియా రక్త హీనత వ్యాధి ఎక్కువగా ఉన్నదని, ఈ వ్యాధి నివారణకు, చికిత్స కొరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం వారు, 20 పడకల తలసీమియా, సికిల్ సెల్ అనేమియా వార్డును బ్లడ్ బ్యాంకు లోని భాగంగా నిర్మానించవలెనని ప్రతిపాదించారు. ఈ భవన నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సానుకూలంగా స్పందించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షురాలు, గవర్నర్ తమిళ సై సౌందర్‌రాజన్‌కు ప్రతిపాదనలు పంపారు. మార్చి 22 న 20 లక్షలు, 2 వ దఫాగా ప్రస్తుతం 26 లక్షలు పూర్తిగా 46 లక్షల రూపాయలను గిరిజన సంక్షేమం నిధులు విడుదల చేసినారు. ఈ భవన నిర్మాణమును వెంటనే పూర్తి చేసి ఆరోగ్య శ్రీ పథకం లో జతపరిచి సికెల్ సెల్ అనీమియా, తలసీమియా రక్త హీనత వ్యాధి గ్రస్తులకు ఉచితంగా మందులు ఏ ర్పాటు చేసి, స్థానికంగా వైద్య సౌకర్యాలు విస్తృత పరుస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి భద్రాచలం కార్యవర్గం, జిల్లా కలెక్టర్ ని కలిసి వారికీ అభినందనలు, ధన్యవాదులు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఐ ఆర్ సి ఎస్ జిల్లా కోర్డినేటర్ డాక్టర్ ఎస్ ఎల్. కాంతారావు వై. సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, వై. భానుప్రసాద్, వి. కామేశ్వర రావు, ఆరుద్ర సత్యనారాయణ, రవి, బాబు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలను జల్లెడపడుతున్న వైద్యాధికారులు

## ముమ్మరంగా వైద్య శిబిరాలు....
## ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా
## వైద్యాధికారి కారం మాధు చర్యలు..
## ఒకే రోజు 21 37 మందిని
## పరీక్షించిన వైద్యాధికారులు





**కరకగూడెం జూన్ 10 (మనం న్యూస్):** కరకగూడెం మండల వ్యాప్తంగా విష జ్వరాలు విజృంభించి ముగ్గురిని బలి తీసుకోవడంతో అప్రమత్తమైన ప్రభుత్వ వైద్యాధికారులు గ్రామాలలో ముమ్మరంగా ఫీవర్ సర్వేలు వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలలో ధైర్యాన్ని నింపుతున్నారు. మండల వ్యాప్తంగా కొత్తూరు కరకగూడెం తుమ్మలగూడెం మద్రి మొదలు గ్రామాలలో ప్రభుత్వ వైద్యాధికారులు కారం మధు, దుర్గా నరేష్, గొంది వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైద్య శిబిరాల నిర్వహించారు. 37 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వర పీడితుల నుండి రక్తాన్ని స్వీకరించి పరీక్షలు నిర్వహించారు. డెంగ్యూ కేసులు నమోదు కాలేదు అని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామాలలో వైరల్ ఫీవర్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధులు కలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వ వైద్యశాల లో 52 రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆర్ఎంపీల వద్దకు వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని వరుకోరారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వ లేకుండా దోమలు దరిచేరకుండా క్లోరినేషన్ బ్లీచింగ్ వంటి చర్యలను నిత్యం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ వీరస్వామి ఎం టి ఎస్ సూపర్వైజర్ అరుణ్ బాబు, భద్రమ్మ, భూలక్ష్మి ,పద్మ, రమాదేవి ,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



# సుంకర సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించిన తమ్మినేని

**వైరా టౌన్, జూన్ 10(మనం న్యూస్):** వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ కుటుంబాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం శనివారం పరామర్శించారు. వైరా మండలం కొష్టాల గ్రామానికి చెందిన సుంకర సుధాకర్ కు 43 రోజుల క్రితం రోడ్డు ప్రమాదం వలన కాలుకు ఆపరేషన్ చేసి రాడ్డు వేయడంతో ఇంట్లో చికిత్స పొందుతున్నాడు. ఇంతలోనే అతని పెద్ద కుమారుడు పార్టీ సానుభూతిపరులు సుంకర శ్రీహర్ష (29) గత బుధవారం అర్ధరాత్రి గుండెపోటు రావటంతో అకస్మాత్తుగా మరణించారు. శనివారం సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్వయంగా కారు సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ వైరా మండలం కొష్టాల గ్రామంలోని సుంకర సుధాకర్ ఇంటికి వచ్చి తీవ్ర మనోవేదనలో ఉన్న కుటుంబాన్ని ఓదార్చారు. సంఘటనలు జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, సుంకర ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 966 కేసులు పరిష్కారం



**మధిర,జూన్10(మనం న్యూస్):** జాతీయ మెగా లోక్ అదాలత్‌లో భాగంగా మధిర అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ టి కార్తీక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన లోకదాలత్ బెంచ్ లో 966 కేసులు పరిష్కారం అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో13 క్రిమినల్ కేసులు, 15ఎక్సైజ్ కేసులు , ఎస్టిసి కేసులు 379 పరిష్కారం కాగా, 1,02,500 జరిమానా విధించారు. అదేవిధంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో 505 కేసులు పరిష్కారం కాగా 45 క్రిమినల్ కేసులు, 9 ఎక్సైజ్ కేసులు , ఎస్టిసి కేసులు 505 పరిష్కారం కాగా మొత్తం 1,35,500రూపాయలు జరిమానా విధించడం అయింది .ఈ సందర్భంగా న్యాయమూర్తి టి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ కక్షిదారులు వ్యక్తిగత అహానికి పోకుండా సమాజంలో శాంతిగా జీవించడానికి గాను కేసులు రాజీ పడాల్సిందిగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. పుల్లారావు, న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు ,ఎన్ జనార్ధన్ రావు, కె పూర్ణచంద్రరావు, టి వెంకట్రావు, కె విజయ్ కుమార్, జె రమేష్, పి శ్రీను పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ నాగలక్ష్మి ,భద్రయ్య, పోతుల కృష్ణారావు, యూనియన్ బ్యాంక్ మేనేజర్లు ,సీఐ మురళి, కోర్టు సిబ్బంది బి వెంకన్న, బి హనీషా ,సుధాకర్ ,ఎస్.దివి, శరత్ ,భావన, సరయు ,వెంకటేశ్వర్లు,అనంతశర్మ తదితరులు పాల్గొన్నారు

# సీఎల్పీ నేత బట్టి విక్రమార్క పాదయాత్రకు ప్రజాదరణ



**అన్నపురెడ్డిపల్లి, జూన్ 10(మనం న్యూస్):** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వనమా గాంధీ ఆధ్వర్యంలో సీఎల్పీ నేత బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ 1000 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సమక్షంలో కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అదిలాబాదు నుండి ఖమ్మం వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలన వ్యతిరేకంగా, కాంగ్రెస్ పాలన ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవాలని మండుటెండలు, వర్షాలు సైతం లెక్కచేయకుండా పాదయాత్రను మొదలుపెట్టి ఇప్పటికీ 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకొని, పాదయాత్రకు ప్రజాదరణ పెరిగిపోతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇనుపనూరి జమలయ్య, చల్ల పుల్లయ్య, కాళోజి నరసింహ, రాజు, బుచ్చమ్మ, మహేష్, ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేసుకున్న భట్టి పాదయాత్ర

### కేక్ కట్ చేసిన మండల కాంగ్రెస్ నాయకులు..

**కరకగూడెం, జూన్ 10( మనం న్యూస్ ):** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ 1000 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అదిలాబాదు నుండి ఖమ్మం వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలన వ్యతిరేకంగా, కాంగ్రెస్ పాలన ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవాలని మండుటెండలు, వర్షాలు సైతం లెక్కచేయకుండా పాదయాత్రను మొదలుపెట్టి ఇప్పటికే 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకొని, పాదయాత్రకు ప్రజాదరణ పెరిగిపోతుందని అని ఆయన అన్నారు.సీఎల్పఅడుగడుగునా ప్రజలతో మమేకం అవుతూ, ప్రతి ఇంటి గడప తాకుతూ,ప్రతి గుండెను పలకరిస్తూ,మహిళలు,యువకులు,రైతులు,కార్మికులు, మత్స్యకారులు,వృద్ధులు అందరినీ కదిలిస్తూ వారి కష్టాలు తెలుసుకుంటూ వారి ఆశీర్వాదం పొందుతూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇస్తూ పట్టు వదలని విక్రమార్కుడిలా పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పేరుతో ముందుకు సాగుతున్న ప్రజా నాయకుడు మల్లు బట్టి విక్రమార్క అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల మహిళా అధ్యక్షురాలు చందా వెంకట రత్నమ్మ,మండల నాయకులు కోరగట్ల విశ్వనాథం,షేక్ రఫీ పాల్గొన్నారు..



## టిటిడిపి ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శిగా రమాదేవి

**అశ్వారావుపేట రూరల్, జూన్ 10(మనం న్యూస్) :** అశ్వారావుపేట మండలంలోని పేరాయిగూడెం గ్రామానికి చెందిన టిడిపి పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు బొడ్డపాటి రమాదేవి ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. పార్టీకి అందించిన సేవలను గుర్తించి తనకీ పదవి అప్పగించినట్లు ఆమె తెలిపారు. రాష్ట్రస్థాయి పదవి రమాదేవిని వరించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.





## ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు హత్య కేసులో సాక్షులకు మనోధైర్యాన్ని నింపిన ఎస్పి

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 10 (మనంప్రతినిధి) :** గత సంవత్సరం నవంబర్ నెలలో చంద్రుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎఱ్ఱబోడు గ్రామ శివార్లలో జరిగిన ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసరావు హత్య కేసు న్యాయస్థానం నందు ట్రయల్ కు వచ్చినందున అట్టి కేసులో సాక్షులుగా ఉన్న 08 మందికి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ జి శనివారం మనోధైర్యాన్ని నింపారు. నిందితులకు న్యాయస్థానంలో శిక్ష పడాలంటే సాక్షుల పాత్ర చాలా కీలకమని అన్నారు. నిర్భయంగా ఘటన జరిగిన సమయంలో ఏమయిందో గౌరవ కోర్టు వారికి సాక్షులు తెలియపరిస్తే ఎలాంటి కేసులోనైనా నిందితులకు శిక్ష పడే విధంగా చేయొచ్చని సూచించారు.

## ఎస్ఐ రాజారామ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

**కరకగూడెం జూన్ 10 (మనం న్యూస్):** కరకగూడెం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యత లు స్వీకరించిన ఎన్.రాజ రామ్ నీ తెలుగుదేశం పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సిరిశెట్టి కమలాకర్, నియోజకవర్గ నాయకులు,చందా మధు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ తోనే ప్రజలకు న్యాయం

### – నియోజకవర్గం కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు

**పినపాక, జూన్ 10(మనం న్యూస్ ):** సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం ఆధ్వర్యంలో పీపుల్స్ మార్చ్ భట్టి విక్రమార్క పాదయాత్ర వెయ్యి కిలోమీటర్లు పూర్తి అయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పినపాక నియోజకవర్గం కోఆర్డినేటర్ నాగేశ్వరరావు హాజరై మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కెసిఆర్ కుటుంబ పాలన కొనసాగుతుందని ఈ పాలనను అంతమందించే రోజులు దగ్గర పడ్డాయన్నారు. నిధులు నీళ్లు నియామకాలు అనే విధానంతో తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ ని కాంగ్రెస్ పార్టీని హేళన చేసి చూస్తున్న కెసిఆర్ పాలనను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ఎంతసేపు వారి కుటుంబ పాలన వారి స్వార్థ రాజకీయాలు కోసం ఎలక్షన్ సమీపిస్తున్న సమయంలో బీసీలకు లక్ష రూపాయలు, ప్రతి పేదోడికి మూడు లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం, వృద్ధులకు 4016 రూపాయలు ప్రకటించడం చూస్తుంటే ప్రజలని బొమ్మలను చేసి ఆడుకుంటున్నారని ప్రజలారా గమనించండన్నారు. కేసీఆర్ ను గద్దె దింపి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి రైతుకి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం మూడు లక్షల 50 వేల రూపాయలు గృహ నిర్మాణం కోసం, రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇలా మరెన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అందిస్తుందని కాబట్టి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల ఉపాధ్యక్షులు బోడ రమేష్ , పినపాక మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అత్తి లక్ష్మీనారాయణ, కొంబతిని శ్రీను, ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె మదర్ సాహెబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొరస ఆనంద్, యాలం బుజ్జి బాబు ఏలూరు వెంకటేశ్వర్ రెడ్డి, కొమరం రమేష్, బోడ తిరుపతి, యాకూబ్ పాషా, పోతల కేశవులు తదితరులు పాల్గొన్నారు.



## ఐడిఓసి కార్యాలయంలో దివ్యాంగులు వృద్ధుల సౌకర్యార్థం బ్యాటరీ వాహనం

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 10(మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సువిశాల ల ప్రదేశంలో ఐడిఓసి కార్యాలయాన్ని నిర్మించిన విషయం పాఠకులకు విదితమే. విజయవాడ జగదల్పూర్ జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఈ ఐడి వచ్చి కార్యాలయం సువిశాలంగా ఉండడంతో ప్రధాన ద్వారం నుండి కార్యాలయం వరకు చేరుకోవాలంటే ముఖ్యంగా వృద్ధులు వికలాంగులు ఎన్నో అవస్థలు పడుతున్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని సందర్శకుల సౌకర్యార్థం 8 సీట్ల సామర్థ్యం గల బ్యాటరీతో నడిచే వాహనాన్ని సమకూర్చారు. ఐడిఓసి కార్యాలయంలో దివ్యాంగులు, వయో వృద్ధులు కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 8 సీట్ల బ్యాటరీ వాహనాన్ని



ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర రావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ లు ప్రారంభించారు.

## 12న జరగనున్న 'తెలంగాణ 2 కె రన్'ను విజయవంతం చేయండి

### – ఎస్పీ డాక్టర్ వినీత్ జి



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 10 (మనం ప్రతినిధి) :** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన నిర్వహిస్తున్న 'తెలంగాణ 2 కె రన్' లో ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి కోరారు. 12వ తేదీన ఉదయం 6 గంటలకు లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి ప్రకాశం స్టేడియం వరకు ఈ 2కె రన్ ను నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరూ భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



## సిపిఎం నాయకురాలు గుండమల్ల నాగమ్మ మృతి

**తిరుమలాయపాలెం జూన్ 10 (మనం న్యూస్):** మండల పరిధిలోని బచ్చోడు గ్రామానికి చెందిన సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గుండమల్ల ఉపేందర్ మాతృమూర్తి గుండమల్ల నాగమ్మ 70 సంవత్సరాలు వడదెబ్బతో శనివారం ఆమె స్వగ్రామంలో మృతి చెందారు మృతి వార్త తెలుసుకున్న ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సదానందం సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అంగిరేకుల నరసయ్య సిఐటియు మండల కార్యదర్శి వశపొంగు వీరన్న తాటి కొండ ధర్మచారి వేన్నేబోయిన వెంకన్న అంగిరేకుల మల్లయ్య అంగిరేకుల వెంకన్న నాగమ్మ భౌతికయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

# సుపరిపాలనలో తెలంగాణ కొత్త అధ్యాయం

## --ఎంపీపీ మాలోత్ శకుంతలకిషోర్



**కారేపల్లి, జూన్10 (మనం న్యూస్) :** ప్రజలందరికీ సుపరిపాలన అందించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త అధ్యాయం లిఖించిందని సింగరేణి మండల ఎంపీపీ మాలోత్ శకుంతలకిషోర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం కారేపల్లి లోని లక్ష్మీనరసింహ గార్డెన్లో సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. మండల తహశీల్దార్ తూమాటి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ స్వరాష్ట్రమైన తెలంగాణలో ప్రజలందరికీ పారదర్శకమైన పాలన అందించాలనే లక్ష్యంతో 33 జిల్లాలను ఏర్పాటు చేసి ప్రతి జిల్లాకు నూతన సమీకృత కలెక్టరేట్ సముదాయాలను ఏర్పాటు చేయడంతో ప్రజలందరికీ సుపరిపాలన అందిస్తున్నామన్నారు. గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాలని తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్ది తమ రాజ్యంలో తమ పాలనను గిరిజనులకు అందించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రతి పథకాన్ని పారదర్శకంగా అందించేందుకు లాటరీ విధానాన్ని ఎందుకు ఎంచుకొని లబ్ధిదారుల శ్రేయస్సు అంతిమ లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు. రెవెన్యూ వ్యవస్థలో ఏళ్ల తరబడి పేరుకుపోయి ఉన్న సమస్యలకు స్వస్తి చెప్పేందుకు నూతన సాంకేతిక విధానంతో తీసుకువచ్చిన ధరణి పోర్టల్తో రైతులకు రెవెన్యూ కార్యాలయాలతో తమ పని మానుకొని తిరిగే పరిస్థితి తప్పిందన్నారు. గతంలో భూ వివరాలు తెలుసుకోవాలంటే వ్యయ ప్రయాసలతో కూడుకున్న అంశంగా ఉండేదని నేడు ధరణి పోర్టల్తో తమ ఇంట్లో కూర్చొని రైతులు తమ భూముల వివరాలను తెలుసుకోవచ్చన్నారు. మండల రెవిన్యూ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏర్పాటు చేసి వ్యవసాయ భూములకు సైతం పూర్తిస్థాయిలో హక్కులు కల్పించి సాంకేతిక పరిజ్ఞానంతో కూడుకున్న పట్టాదారు పాసుపుస్తకం అందిస్తున్నామన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 9 సంవత్సరాల లో అనేక పరిపాలన సంస్కరణలు చేపట్టి ఒక కొత్త అధ్యాయాన్ని ఎప్పటికప్పుడు లెక్కించుకుంటూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అద్భుతమైన పాలన సాగిస్తున్నారన్నారు. సుమారు 30 ఏళ్లుగా భూమి హక్కుల కోసం ఇబ్బందులు పడుతున్న మాదారం గ్రామానికి చెందిన 25 మంది రైతులకు పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, కారేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, కో ఆప్షన్ సభ్యుడు ఎండి అనిఫ్, మండల అభివృద్ధి అధికారి ఎం చంద్రశేఖర్, వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర రెడ్డి, నాయబ్ తహసిల్దార్ లక్ష్మి, గిరిదావర్లు సామినేని నరసింహారావు, ఇస్లావత్ భాను ప్రసాద్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమా శంకర్, నాయకులు తోటకూరి పిచ్చయ్య, ముత్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ చిత్రపటానికి దివ్యాంగుల పాలాభిషేకం



**కారేపల్లి రూరల్, జూన్10 (మనం న్యూస్) :** దివ్యాంగుల పింఛన్ వెయ్యి రూపాయలు పెంచడం పట్ల శనివారం కారేపల్లిలోని లక్ష్మీ నరసింహ గార్డెన్లో దివ్యాంగులు కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుడు భానోత్ వీరన్న మాట్లాడుతూ కెసిఆర్ కు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఉన్న ప్రేమ మరొకసారి తేటతెల్లమైందన్నారు. అడగకుండానే వరాలు ఇచ్చే బంధువుగా కేసీఆర్ దివ్యాంగులకు పింఛన్ పెంపు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ పెంపుతో కొంత ఆర్థిక భరోసా చేకూరుతుందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెద్ద బోయిన ఉమా శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏం కావాలో కెసిఆర్ కు తెలుసని అందుకే అడగకుండానే పథకాలు ప్రవేశపెడతారని దానికి నిదర్శనంగానే ఎవరు ఊహించని విధంగా దివ్యాంగులకు పింఛన్ పెంపు చేపట్టారన్నారు. రాబోయే కాలంలో సైతం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపే విధంగా కేసిఆర్ పాలన సాగిస్తారన్నారు. మరొకసారి కెసిఆర్ ను ఆశీర్వదిస్తే ఇదేవిధంగా ప్రజలందరూ సంతోషంగా ఉండవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతలకిషోర్, ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, కారేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సొసైటీ డైరెక్టర్ మరసకట్ల రోశయ్య, యూత్ విభాగం అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, నాయకులు ముత్యాల సత్యనారాయణ, చీమలపాడు సర్పంచ్ మాలోత్ కిషోర్, తోటకూరి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి

**– ఎమ్మెల్సీ తాతా మధు**

**– పేద, మధ్య తరగతి మహిళలకు ఆర్థిక చేయూత : – ఎమ్మెల్యే రాములు నాయక్**

**– చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లు అందజేత**



**ఏన్కూరు, జూన్ 10(మనం న్యూస్):** మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించాలని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆకాంక్షించారు. శనివారం మండల కేంద్రంలోని కమ్మవారి కల్యాణ మండపంలో చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో 60 మంది పేద మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ.. చేతన ఫౌండేషన్ ద్వారా కుట్టు మిషన్లు అందించి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడంలో ఫౌండేషన్ చేస్తున్న కృషి అభిందనీయమన్నారు.చేతన ఫౌండేషన్ అందిస్తున్న కుట్టు మిషన్లను ఉపయోగించుకొని మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మహిళలకు కుట్టు మిషన్లు, వికలాంగులకు వీల్ చైర్స్, కృత్రిమ పాదాలు, ట్రై సైకిల్స్, విద్యార్థులకు లాప్ టాప్ లు, ఆకలితో ఉన్న వారికి ఆహార పదార్థాలను, వీధుల్లో వ్యాపారం చేసుకునే వారికి తోపుడు బండ్లు అందిస్తూ సామాజిక హిత కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కరోనా సమయంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేసిన సేవలను అభినందించారు. వెనిగల్ల రవికుమార్ –రేణుక దంపతులు ప్రారంభించిన చేతన ఫౌండేషన్ కు ప్రవాస భారతీయులు అందిస్తున్న సహాయ సహకారాలును ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేదలకు ఫౌండేషన్ అందిస్తున్న సేవలను కొనియాడారు. ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ.. ఫౌండేషన్ అందిస్తున్న కుట్టు మిషన్లతో మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి ఆరెం వరలక్ష్మి, జెడ్పీటీసీ బాధావత్ బుజ్జి, ఎంపీటీసీ చీరాల కృష్ణవేణి, ఫౌండేషన్ సభ్యులు దోడ్డా సీతారామయ్య, ముత్తినేని సురేష్, మాదినేని నరసింహరావు, చంద్రకాని నవీన్, రషీద్, మాధినేని అశోక్ పాల్గొన్నారు.



# వివాహ రిసెప్షన్‌కు హాజరైన సండ్ర

**సత్తుపల్లి టౌన్, జూన్ 10 ( మనం న్యూస్ ):** సత్తుపల్లి పట్టణానికి చెందినా ములకలపాటి చంద్ర మోహన్ కుమారుడు సత్యాన్వేష్ వినజిత ల వివాహ రిసెప్షన్ వేడుకకు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, అత్మ ఛైర్మెన్ వనమా వాసు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, సత్తుపల్లి టౌన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లూరి అంకమరాజు, పాలాకుర్తి రాజు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, మోదుగు లక్ష్మణా రావు తదితులున్నారు.

# లక్ష గొంతుల రణన్నినాదం

**(మొదటి పేజీ తరువాయి)** సాగింది. సుమారు లక్ష మంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాలు పంచుకునేలా చేయడంలో రాష్ట్ర నాయకత్వం విజయవంతమైంది. ప్రజల్లో వచ్చిన స్పందనను చూసి పలు చోట్ల చైతన్య యాత్రలు జరిపింది. ఈ సందర్భంగా అనేక సమస్యలు నాయకత్వం దృష్టికి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై పోరాటాల కొనసాగింపు, రాష్ట్రంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణను ప్రకటించేందుకు ఈ నెల 11న లక్ష గొంతుకల రణన్నినాదం 'సిపిఐ ప్రజా గర్జన' పేరుతో రాష్ట్ర స్థాయి భారీ బహిరంగ సభను కొత్తగూడెంలో నిర్వహించేందుకు రాష్ట్ర కమిటీ తలపెట్టింది.

**సభ విజయవంతానికి విస్తృత ప్రచారం**

ప్రజా గర్జన విజయవంతానికి సిపిఐ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించాయి. దేశ్‌కో బచావో...బిజెపికో హఠావో అనే నినాదంతో కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. లక్ష మంది జనసమీకరణే లక్ష్యంగా సభ ఉద్దేశాన్ని వివరిస్తూ గ్రామాల్లో కార్యకర్తలు ఇంటింటికి తిరిగారు.

**ప్రజా సమస్యలే పరిష్కారమే పరమావధిగా...**

నెల రోజుల పాటు జరిపిన యాత్రలో అనేక సమస్యలు గుర్తించిన సిపిఐ వాటి పరిష్కారానికి పోరాటపంథాను ఎంచుకుంది. అందులో భాగంగానే సభ నిర్వహిస్తోంది. ఉండటానికి ఇల్లు, చదువు, వైద్యం, పింఛన్ సౌకర్యం లక్ష్యాలుగా పని చేయాలని సిపిఐ నిర్దేశించుకుంది. అర్హులైన పోడు దారులకు పట్టాలివ్వాలనేది ప్రధాన డిమాండ్. పింఛన్లు, డబుల్ బెడ్రూం ఇండ్లతో పాటు కాంట్రాక్ట్ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న శ్రమ దోపిడీని నిలువరించాలని కోరుతోంది. సొంత స్థలంలో ఇండ్లు నిర్మించుకునే వారికి రూ. 10 లక్షలు ఇవ్వాలని, సొంత స్థలాలు లేని వారికి నివాస స్థలాలు కేటాయించాలని, కౌలు రైతులకు న్యాయం చేయాలని, భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని సిపిఐ డిమాండ్ చేసింది.

# కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దివ్యాంగులు



**మధిర, జూన్ 10(మనం న్యూస్):** మధిర పట్టణ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దివ్యాంగులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసినారు. ఈ సందర్భంగా దివ్యాంగులు మాట్లాడుతూ మాకు నాలుగు వేల 116 (4116) రూపాయలు పెన్షన్ను పెంచుట ద్వారా మాకు ఎంతో సహాయపడుతున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలంగాణ అభివృద్ధి ప్రదాత కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి మేమందరం కూడా వారికి జీవితాంతం రుణపడి ఉంటామని ఈ సందర్భంగా దివ్యాంగుల పెన్షన్ దారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వరరావు, మధిర సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాదు, యన్నం శెట్టి వెంకట అప్పారావు, దీరావతు మాధవి, బొగ్గుల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# ధరణి నమోదుతో రైతుకు భరోసా

## ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు



**సత్తుపల్లి టౌన్ , జూన్ 10 (మనం న్యూస్):**ధరణి నమోదు తో రైతుకు భరోసా వస్తుందని ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని గంగారంలో సుపరిపాలన దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన రైతు వేదికలో ఎంపీపీ దొడ్డ హైమావతి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో రిజిస్ట్రేషన్ కావాలంటే లక్షల రూపాయల్లో ఖర్చయ్యేవని, అయినప్పటికీ డాక్యుమెంట్స్ మాత్రమే వచ్చేవని అన్నారు.పాస్ పుస్తకాల కోసం రెవిన్యూ కార్యాలయాల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరగాల్సివచ్చేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ ఏర్పాటు చేసిన తర్వాత రైతు కోరుకున్న సమయానికి 15 నుంచి 20 నిమిషాల సమయంతో పని పూర్తవుతుందని తెలియజేసారు. దళారులకు రూపాయి కూడా యిచ్చే పనిలేదని వెంటనే పాసు పుస్తకాలు కూడా ఇస్తున్నారని ఇది రైతు ప్రభుత్వం అని అన్నారు. దీని ద్వారా రైతుకు రైతుబంధు, రైతు బీమా వర్తిస్తుందని అన్నారు. ధరణిలో రైతు వివరాలు నమోదు చేసిన తరువాత రైతు వేలిముద్ర వేస్తే తప్ప వేరేవారికి భూమి మార్పు జరగడానికి అవకాశం లేదని స్పష్టంచేసారు. మధ్యవర్తులతో, దళారులతో పని లేకుండా పోయిందన్నారు. రైతు బీమా కోసం ప్రభుత్వమే ఒక్కొక్క రైతు పేరును 4200 రుసుము చెల్లించి ఐదు లక్షల బీమాను ఏర్పాటు చేస్తుందని అన్నారు. రైతులకు ఎంతగానో ఉపయోగపడే ఈలాంటి మంచి వ్యవస్థ ని నాశనం చేయాలని ప్రతిపక్ష పార్టీ లు పోటీపడుతున్నాయని అన్నారు. తాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ధరణి వల్ల 99 శాతం రైతుల సమస్యలు తీరాయని అతిపెద్ద రెవిన్యూ ఆయన బేతుపల్లి రెవిన్యూ లో ఎవరు నుంచి అర్జీ తీసుకోకుండా సుమారు 3000 ఎకరాలను సుమోటాగా తీసుకొని రైతుల సమస్యలను పరిష్కారం చేశామన్నారు. 400 ఎకరాలకు పాస్ పుస్తకాలు కూడా అందజేశామన్నారు. ఇంకా రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే అన్నివేళలా రెవిన్యూ సిబ్బంది అందుబాటులో ఉన్నామని, కచ్చితంగా పరిష్కారం దిశగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్, సర్పంచులు మందపాటి శ్రీనివాస్ రెడ్డి, బేతిని శ్రీనివాసరావు, బేతిని వెంకట శ్రీనివాసరావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, రైతులు దుగ్గిరాల రవి, పాకనాటి శ్రీనివాసరావు, పుల్లారావు, చావా కోటేశ్వరరావు, గాయ వెంకటేశ్వరరావు, మోట పోతుల వెంకటేశ్వరరావు, రెవిన్యూ అధికారులు నరేష్, జానీ మియా రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షన్ పెంపు నిర్ణయం పట్ల హర్షం

## రాష్ట్రంలో దివ్యాంగులకు మరింత ఆర్థిక భరోసా...

## ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**కరకగూడెం జూన్ 10 (మనం న్యూస్):** దివ్యాంగులకు పెన్షన్లు పెంపు నిర్ణయం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ గారికి కృతజ్ఞతలు తెలియజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు, తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో దివ్యాంగులకు ప్రస్తుతం ప్రతినెల ఇస్తున్న 3016 రూపాయల పెన్షన్లు మరో వెయ్యి రూపాయలు పెంచడం గొప్ప నిర్ణయం అన్నారు.ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.రాష్ట్రంలో దివ్యాంగులకు ఆసరా పెన్షన్ మరో వెయ్యి రూపాయలు పెంచడంతో రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులు సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు.ఇప్పటికే దివ్యాంగులకు ఆసరా పెన్షన్ అందిస్తున్న రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర నిధి మొదటి స్థానంలో ఉన్నదని ఆయన అన్నారు.తాజా పెంపుతో దివ్యాంగుల పెన్షన్ మొత్తం రూ.4,116 రూపాయలకు చేరుకుంది దీనితో దివ్యాంగుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి అన్నారు.సీఎం కేసీఆర్ మానవీయ పాలనకు ఇదొక నిదర్శనమని అన్నారు , దివ్యాంగులు అవసరాలు తెలుసుకొని దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5,40,000 మంది దివ్యాంగులకు నెలకు 3,016, ద్వారా నెలకు 180 కోట్లు సంవత్సరానికి రూ.1800 కోట్లు ఖర్చు చేస్తున్నదని అన్నారు.ఒక పెన్షన్ నే కాకుండా వికలాంగుల సహకార సంస్థ ద్వారా అనేక సహాయ ఉపకారణాలు ఉచితంగా అందిస్తూ దివ్యంగుల కోసం రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్నారు అన్నారు.తాజాగా పెంచిన రూ.1116/పెన్షన్ రాష్ట్రంలో దివ్యాంగులకు మరింత ఆర్థిక భరోసా అందించిందని, దీనితో దివ్యాంగులలో నూతన ఉత్సాహం వెలివేరిసింది అన్నారు.వారిలో ఆత్మవిశ్వాసం మనో నిబ్బరం పెరిగింది అని సీఎం కేసీఆర్ గారికి దివ్యాంగుల సమాజం ఎల్లప్పుడు కృతజ్ఞతతో ఉంటుందఅన్నారు.దేశంలో 28 రాష్ట్రాలు ఉంటే ఏ రాష్ట్రంలో కూడా ఇంత మొత్తం పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం లేదు దేశ ప్రధాని మోదీ సొంత రాష్ట్రంలో కూడా దివ్యాంగులకు ఇచ్చేది కేవలం రు.1000/మాత్రమే ఇస్తున్నారు ఏ రాష్ట్రంలో ఇంత మొత్తం ఇస్తలేరు అని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గడిచిన తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్ దివ్యాంగుల పెన్షన్ కోసం 10 వేల కోట్ల పైగా వెచ్చించడం దివ్యాంగుల సంక్షేమ విషయంలో సీఎం కేసీఆర్ గారికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు.రాష్ట్రంలో తెలంగాణ ప్రతిఫలాలు ప్రతి గడపగడపకు సంక్షేమ ఫలాల రూపంలో అన్ని వర్గాలకు సీఎం కేసీఆర్ చేరవేస్తున్నారు అని తెలిపారు,

### తప్పుడు ర్యాంకులతో మోసగిస్తున్న

# విద్యాసంస్థలపై చర్య తీసుకోవాలి

## ఆంధ్రాలో చదివిన విద్యార్థుల ర్యాంకులతో సత్తుపల్లిలో ప్రచారం

## ప్రభుత్వ గుర్తింపు లేని నారాయణ, శ్రీ చైతన్య సంస్థలను మూసివేయాలి

## సత్తుపల్లి మండల విద్యాధికారికి ప్రైవేట్ విద్యాసంస్థల వినతి



**సత్తుపల్లి టౌన్, జూన్ 10 ( మనం న్యూస్ ):**తప్పుడు ర్యాంకులతో అసత్య ప్రచారం చేస్తున్న విద్యా సంస్థలను సీజ్ చేసి సంబంధిత యాజమాన్యాలపై చర్య తీసుకోవాలని సత్తుపల్లి పట్టణంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థల యాజమాన్య సంఘం( ట్రస్మా )డిమాండ్ చేసింది. ఈ విషయమై సత్తుపల్లి మండల విద్యాధికారి రాములు గారికి వినతిపత్రం అందజేశారు. 10వ తరగతి వరకు పక్క రాష్ట్రమైన విజయవాడ, గుడివాడ తదితర ప్రాంతాల్లో కార్పొరేట్ పాఠశాలలో చదివిన విద్యార్థులను సత్తుపల్లిలో పరీక్ష రాయించి వారికి వచ్చిన టెన్త్, పాలిటెక్నిక్ ర్యాంకులను తమ ఘనతగా చాటుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న పాఠశాలలపై సత్తుపల్లి మండల విద్యాధికారి రాములు కి ఫిర్యాదు చేశారు. పదో తరగతి వరకు ఆంధ్రాలో చదివిన విద్యార్థినికి ఇటీవల జరిగిన పదవ తరగతి ఫలితాల్లో 10 జి పి ఏ రావటంతో పాటు పాలిటెక్నిక్ ఎంట్రన్స్ లో 7వ ర్యాంకు రావడంతో అది తమ ఘనతగా ప్రచారం చేసుకుంటున్న సూర్య స్కూల్ విషయమై ఎంఈఓ కు ఫిర్యాదు చేశారు.సత్తుపల్లిలో ఎలాంటి ప్రభుత్వ గుర్తింపు లేకుండా నడుపుతూ విద్యార్థులు వారి తల్లిదండ్రులను మోసగిస్తున్న నారాయణ , శ్రీ చైతన్య విద్యాసంస్థలను మూసివేయాలని ట్రస్మా డిమాండ్ చేసింది .ఇటువంటి విద్యా సంస్థల్లో చదువుతున్న వారు భవిష్యత్తులో స్టడీ సర్టిఫికెట్లు , టి సి విషయంలో నష్టపోవడం జరుగుతుందన్నారు. పాఠశాలల పునః ప్రారంభం అయిన వెంటనే సత్తుపల్లిలో గుర్తింపు లేని విద్యాసంస్థలకు తాళం వేస్తామని ఎంఈఓ రాములు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇక్కడ చదివే విద్యార్థులకు నష్టం జరిగితే అందుకు తల్లిదండ్రులే బాధ్యులు కావాల్సి వస్తుందన్నారు. తప్పుడు ర్యాంకులతో తల్లిదండ్రులను మోసగిస్తున్న వారిపై చట్టపరమైన చర్య తీసుకుంటామని ఆయన తనను కలిసిన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ విద్యాసంస్థల బాధ్యులు , వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులను నియమించాలి

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి







**ఆళ్లపల్లి జూన్ 10 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం టీఎస్ టిటిఎఫ్ (తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్) మండల శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భూక్య రమేష్, మండల అధ్యక్షులు ఇస్లావత్ నరేష్, ప్రధాన కార్యదర్శి అంగోత్ రమేష్, మాట్లాడుతూ జూన్ 12 సోమవారం పాఠశాలలు పున ప్రారంభమవుతున్న నేపథ్యంలో మండలంలో ఏకోపాధ్యాయులతో నడుపుతున్న పాఠశాలలతో వెంటనే విద్యావాలంటరిలను నియమించాలని, పాఠశాలలో స్వీపర్ లను నియమించాలని అన్నారు, ఉన్నత పాఠశాలలతో సమానంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత బుక్స్ అందించాలని అన్నారు. పాఠశాలలో పున ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులుల్ అందరికీ సరిపడేలా అందించాలని గత సంవత్సరం ఆంగ్ల మధ్యమం విద్యార్థులకు పుస్తకాలు అందజేయడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వచ్చిందని అన్నారు, ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై వివిధ ప్రాంతాలకు పంపించడం వల్ల అనేక ఇబ్బందులకు గురికావాల్సి వచ్చిందని అన్నారు ,ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు జులై నెలాఖరు నాటికి పూర్తి చేసి వెంటనే కొత్త టిఆర్టి ప్రకటించి ఉన్న ఖాళీలను భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు, ఉద్యోగులకు రావాల్సినటువంటి మూడు డియాలను వెంటనే మంజూరు చేసి పెండింగ్లో ఉన్నటువంటి త్వరగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కోతుల బెడదతో బెంబేలెత్తుతున్న ప్రజలు



**ముదిగొండ, జూన్ 10(మనం న్యూస్) :** ప్రతినిత్యం ఎక్కడ చూసినా కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ఇళ్లపై దాడి చేస్తూ ఇంట్లో ఉన్న తిరుబండరాలను బయటకు తీసుకొచ్చి చిందర వందనం చేస్తున్నాయి. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇటీవల చిన్న పిల్లలను, వృద్ధులను దాడి చేసి గాయపరిచాయి.: మండల కేంద్రంలో సుమారు రెండువేల పైచిలుక కోతులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కోతులు బండ్లపై ఉన్న అరటి పండ్లు మిగతా పళ్ళను వ్యాపారస్తులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. ఒంటరిగా వెళ్లే మహిళలను పిల్లలను వృద్ధులను దారికాసి వారి ఇంటికి తీసుకువెళ్లే వస్తువులను లాక్కొని గాయపరుస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కోతుల బెడదను తగ్గించాలని కోరుతున్నారు.

# పరిపాలన వికేంద్రీకరణతో ప్రజల చెంతకు పాలనా వ్యవస్థ

- ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు
- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అన్ని రంగాలలో విప్లవాత్మక మార్పులు
- రాష్ట్ర ఏర్పాటుకు మందు 205 గ్రామ పంచాయతీలు
- రాష్ట్ర ఏర్పాటు తర్వాత 481 గ్రామ పంచాయతీలు





**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 10 (మనంప్రతినిధి) :** పరిపాలన వికేంద్రీకరణ వల్ల పాలనా వ్యవస్థను ప్రజల చెంతకు చేర్చినట్లు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తెలిపారు . తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో సుపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో సుస్థిరమైన వ్యవస్థ ఉందని , అలాగే పోలీసింగ్తో శాంతిభద్రతలు పరిరక్షణలో ఆదర్శంగా నిలుస్తున్నామని చెప్పారు . శాంతిబద్రతలు బావుంటేనే పెట్టుబడులు వస్తాయని చెప్పారు . తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తదుపరి అన్ని రంగాలలో విప్లవాత్మక మార్పులతో పథమస్థానంలో నిలిచామని చెప్పారు . ఆనాడు తన గ్రామం నుండి ఖమ్మం వెళ్లాలంటే ఒక రోజు పట్టేదని , నేడు ఆ స్థితి నుండి పరిపాలనను ప్రజల చెంతకు చేర్చిటనట్లు చెప్పారు . రాష్ట్ర ఏర్పాటు తదుపరి 10 జిల్లాలను 33 జిల్లాలుగా వికేంద్రీకరణ చేశామని చెప్పారు . ఉమ్మడి రాష్ట్రంలో రిజిస్ట్రేషన్లు ఒకే దగ్గర జరిగేవని , నేడు తహసిల్దార్ కార్యాలయాల్లో జరుగుతున్నాయని ఇవన్నీ పరిపాలన వికేంద్రీకరణ వల్లే జరుగుతున్నాయని చెప్పారు . భూ రిజిస్ట్రేషన్లు ప్రక్రియకు స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించామని , తద్వారా చాలా సులభతరమైనట్లు చెప్పారు . రాష్ట్ర ఏర్పాటు తదుపరి ప్రజలు అభివృద్ధిలో పోటీ పడుతున్నారని చెప్పారు . మార్పు అంటే ప్రజలు గెలవాలని దార్శనికతతో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని ఆయన పేర్కొన్నారు . కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు మాట్లాడుతూ, కష్టపడి సాధించుకున్న రాష్ట్రంలో అనేక సంస్కరణలతో ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ప్రజల ఆకాంక్ష మేరకు పరిపాలన జరుగుతున్నదని చెప్పారు . ప్రజలకు అవసరమైన సాగునీరు , త్రాగునీరు , విద్యా , వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు . మన జిల్లాలో బహ్మాండంగా పని చేసే కలెక్టర్ , అధికారులున్నారని అభినందించారు . అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేందుక అద్భుతమైన సచివాలయాన్ని నిర్మించుకున్నామని ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు . భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పాటు కావడం మనందరి అదృష్టమని చెప్పారు. ఎక్కడెక్కడో ఉన్న కార్యాలయాలు నేడు ఒకే చోట ఉండే విధంగా సంస్కరణలు చేపట్టినట్లు చెప్పారు. నూతన జిల్లా ఏర్పాటు వల్ల వైద్య , నర్సింగ్ కళాశాలలు మంజూరయ్యాయని చెప్పారు . కొత్తగూడెం మున్సిపార్టీ అభివృద్ధికి 115 కోట్లు , పాల్వంచ మున్సిపాల్టీకి 100 కోట్లు మంజూరు చేసిన ఘనత సిఎంకు దక్కుతుందని చెప్పారు . జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ, తెలంగాణ వస్తే చిమ్మచీకటి అవుతుందన్నారు నేడు అన్ని రంగాలకు 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా ఇస్తున్నట్లు చెప్పారు . అలాగే వ్యవసాయం దండుగ అన్నారు . నేడు వ్యవసాయం పండుగలా ఉందని చెప్పారు . రాష్ట్ర ఏర్పాటుకు మందు 205 ఉన్న గ్రామ పంచాయతీలను రాష్ట్ర ఏర్పాటు తదుపరి 481 గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు . పరిపాలన వికేంద్రీకరణ వల్ల వేయి నుండి 1500 వందల జనాభా ఉన్న గ్రామాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు జరిగిందని వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పించినట్లు చెప్పారు . ప్రజల ఆహ్లాదం కొరకు 1280 ఆవాసాల్లో పల్లె పకృతి వనాలు , 100 బృహాత్ పకృతి వనాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు . 5 వేల మందికి ఒక వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించి వ్యవసాయంలో మెలకువలు నేర్పుతున్నట్లు చెప్పారు . 67 రైతు వేదికలు , వేలాది ఇంకుడు గుంతలు నిర్మించినట్లు చెప్పారు . ఆయిల్పామ్ సాగులో రాష్ట్రంలో ప్రధమస్థానంలో ఉన్నామని వ్యవసాయ , ఉదాన్యన అధికారులను అభినందించారు . ధరణి ఏర్పాటుతో చర్ల మండలం బత్తినిపల్లి , అశ్వాపురం మండలం తుమ్మలచెరువు , మామిళ్లవాయి గిరిజన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేస్తున్నట్లు చెప్పారు . ధరణి రాకముందు భూమి మీద హక్కులుండే పరిస్థితి లేదని , నేడు శాశ్వతంగా భూ హక్కు కల్పించినట్లు చెప్పారు . ధరణి వచ్చాక స్లాట్ బుక్చేసుకుని రిజిస్ట్రేషన్లు చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు చెప్పారు . దీనివల్ల తక్షణమే మ్యుటేషన్ , హక్కు పత్రాలు ఇస్తున్నట్లు చెప్పారు . జిల్లాలో వైద్య నర్సింగ్ కళాశాలు ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు . జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలను కమ్యూనిటి హెల్త్ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు . రక్త నిధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు . వికేంద్రీకరణ ద్వారా వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు. గత సంవత్సరం గోదావరి వరదల్లో ఏ ఒక్క ప్రాణికి నష్టం వాటిల్లకుండా కాపాడుకున్నామని ఇదంతా వికేంద్రీకరణ వల్ల గ్రామస్థాయిలో పరిపాలన ఉన్నట్లు చెప్పారు . గ్రామస్థాయిలో పరిపాలన ఉంది కాబట్టే ఎప్పటి కప్పుడు సమాచారాన్ని ప్రజలకు చేరవేసి కాపాడుకున్నామని చెప్పారు . నూతన కలెక్టరేట్ ఏర్పాటుకు ముందు జిల్లా అధికారులకు కార్యాలయాలు లేక అవస్థలు పడే వారని , చాలా దైన్యమైన పరిస్థితి నుండి నేడు అద్భుతమైన పరిపాలనా సౌధం నిర్మించుకున్నామని చెప్పారు . 25 ఎకరాల సువిశాల స్థలంలో నిర్మించుకున్న ఈ భవనం ప్రజల గొంతుకని , ఈ భవనం ప్రజా సేవల పరిష్కార వేదికని చెప్పారు . అనంతరం జాతీయ స్థాయిలో ఆరోగ్య పంచాయతీ విభాగంలో ప్రధమస్థానం సాధించిన గౌతంపూర్ పంచాయతీ సర్పంచ్ పి సుజాతను , కార్యదర్శి షర్మిలను శాలువాతో సన్మానించారు . కార్యక్రమంలో నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులను అభినంది మెమెంటోలు అందచేశారు . కార్యక్రమం ప్రారంబానికి ముందు వికేంద్రీకరణపై పరిపాలన సంస్కరణలు , ఫలితాలను జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు చదివి వినిపించారు . ఇరిగేషన్ , ఆర్ అండ్ బి , విద్యుత్ శాఖలు వికేంద్రీకరణపై ఆయా శాఖల అధికారులు వివరించారు . చర్ల మండలం బత్తినపల్లి , అశ్వాపురం మండలం తుమ్మల పల్లి రైతులు ధరణి వల్ల సమస్య పరిష్కారం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు . ఎన్నో ఏళ్ల సమస్యకు ధరణి ద్వారా పరిష్కారం లభించినట్లు వారు తెలిపారు . ఈ కార్యక్రమాల్లో ఎస్పి డాక్టర్ వినీత్ , అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగల రాజేందర్ , జడ్పి వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్రావు , అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# జాతీయ లోక్ అదాలత్ లో 3154 కేసులు పరిష్కారం

## – లోక్ అదాలత్ కు విశేష స్పందన



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 10 (మనంప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించింది. జాతీయ లోక్ అదాలత్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 3154 కేసులు పరిష్కారం అయ్యాయి. జిల్లా వ్యాప్తంగా పరిష్కారమైన కేసుల వివరాలిలా ఉన్నాయి. కొత్తగూడెంకు సంభందించి సివిల్ కేసులు –05, మోటార్ వాహన ప్రమాద కేసులలో 14 లక్షల రూపాయలకు పరిష్కారం అయ్యాయి. క్రిమినల్ కేసులు1705, బ్యాంకు పిఎల్ సి కేసులు 27, మొత్తం పరిష్కారమైన కేసులు 1710 పరిష్కారమయ్యాయి. ఇల్లందుకు సంభందించి సివిల్ కేసులు 03, క్రిమినల్ కేసులు 116,పి ఎల్ సి కేసులు 02, మొత్తం 119 కేసులు పరిష్కారమయ్యాయి. భద్రాచలం క్రిమినల్ కేసులు 1164, బ్యాంకు పి ఎల్ సి కేసులు 19 మొత్తం 1164 పరిష్కారమైన కేసులు పరిష్కారమయ్యాయి. మణుగూరు క్రిమినల్ కేసులు 113, మొత్తం 113 కేసులు పరిష్కారమయ్యాయి. ఎస్బిఐ బ్యాంకు, భద్రాద్రి కొత్తగూడెం సౌజన్యంతో కక్షిదారులకు పులిహార మరియు మంచినీటి సౌకర్యా, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఆర్ రామారావు మజ్జిగ ప్యాకెట్లను ను అందించారు. కక్షిదారులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్, మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి పులిహార మరియు మజ్జిగ ప్యాకెట్లను స్వయంగా అందచేసారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్ కుమార్ మక్కడ్, వైస్ ప్రెసిడెంట్ డి.రమేష్ ,జనరల్ సెక్రెటరీ రావిలాల రామారావు, ట్రెసరేర్ సంతోష్ లాల్ సాహు, స్పోరట్స్ సెక్రటరీ పిట్టల రామారావు, న్యాయవాదులు, బ్యాంక్ మేనేజర్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో రాజీ పడ్డ కేసులకు చట్టబద్ధత

## ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి



**ఇల్లందు, జూన్ 10(మనం న్యూస్) :** ఇల్లందు పట్టణ పరిధిలోని ఇల్లందు ప్రిన్సిపల్ కోర్టు ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం గా ఏర్పాటు చేసిన దశాబ్ది కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ఆదేశాల మేరకు, ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ ( కం) ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి హాజరైనారు. నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో పంచాయతీ పెద్ద మనుషుల మధ్య నిర్వహించి పరిష్కరించబడే కేసుల్లో చట్టబద్ధత ఉండదని , అదే కోర్టుకు వచ్చి లోక్ అదాలత్ లో రాజిపడ్డ కేసులకు చట్టబద్ధత ఉంటుందని, కోర్టుకు వచ్చి రాజీ పడినట్టయితే ఇరువురు పార్టీలు గెలిచినట్టే అని ఇట్టి కేసుల్లో పైకోర్టులకు అప్పీల్ పోయే అవకాశం కూడా లేదని తెలిపినారు. అదేవిధంగా వారి విలువైన కాలాన్ని డబ్బులను వృధా చేసుకోకుండా ఈ నేషనల్ లోక్ అదాలత్ ఉపయోగపడుతుందని సందర్భంగా వారు తెలిపినారు... ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిడి సత్య ప్రకాష్ తోపాటు ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ వైస్ ప్రెసిడెంట్ భూక్య రవికుమార్ నాయక్, జనరల్ సెక్రటరీ సువర్ణపాక సత్యనారాయణ దొర , జాయింట్ సెక్రటరీ కీర్తి కార్తిక్, ట్రెజరర్ కే .ఉమామహేశ్వరరావు, లోక్ అదాలత్ మెంబర్ దంతాల ఆనంద్ , ఏపీపీ కుంట శ్రీనివాస్ సీనియర్ న్యాయవాదులు, ఎన్. చెన్నకేశవరావు , తుమ్మలపల్లి ప్రభాకర్, పి .బాలకృష్ణ జూనియర్ న్యాయవాదులు వరాల నరసింహారావు, సిహెచ్. నవీన్ కుమార్ , కోర్టు సిబ్బంది ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మహాదేవ్ రైస్ ఇండస్ట్రీస్ లో భారీ అగ్నిప్రమాదం



**కేసముద్రం , జూన్ 10 (మనం న్యూస్ ):** కేసముద్రం మండల కేంద్రంలో మహదేవ్ రైస్ ఇండస్ట్రీస్ లో షాక్ సర్క్యూట్ తో భారీ అగ్ని ప్రమాదం శనివారం తెల్లవారుజామున 3 గంటలకు జరిగింది.వందలాది వడ్ల బస్తాలు, యంత్రాలు,అగ్నిపాలుకు బూడిదైనాయి. ప్రమాద నష్టాన్ని అధికారులు అంచనా వేస్తున్నారు. అగ్ని ప్రమాదాన్ని అగ్నిమాపక సిబ్బంది రెండు అగ్నిమాపక వాహనాలతో అదుపులోకి తీసుకొచ్చినారు. మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడం వల్ల ఇంత భారీ నష్టం జరిగిందని వ్యాపారస్తులు,రైతులు ఎమ్మెల్యే శంకర్ నాయక్ ను కోరినారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే శంకర్ నాయక్ కేసముద్రం మండల చిరకాల కోరిక అయిన అగ్నిమాపక కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినారు. ప్రమాద ప్రాంతాన్ని



ఎమ్మెల్యే శంకర్ నాయక్, ఎంపీపీ ఓలం చంద్రమౌళి, జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, రావుల రవిచందర్ రెడ్డి, చిలువేరు, సమ్మయ్య గౌడ్,దిగోడ వెంకన్న, కమటం శ్రీనివాస్, హరి నాయక్, గొర్రె వెంకన్న, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు పరిశీలించినారు.

# తెలంగాణ ప్రభుత్వంపై విమర్శలు చేయడం కాదు...

# అభివృద్ధిలో పోటీ పడాలి

## దివ్యాంగులకు ఆర్థిక భరోసా మరో వెయ్యి రూపాయల పెంపు...

## ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు బానోతు హరిప్రియ నాయక్

**ఇల్లందు, జూన్ 10(మనం న్యూస్) :** దివ్యాంగులకు పెన్షన్లు పెంపు నిర్ణయం పట్ల ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ కి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు, తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో దివ్యాంగులకు ప్రస్తుతం ప్రతినెల ఇస్తున్న 3016 రూపాయల పెన్షన్లు మరో వెయ్యి రూపాయలు పెంచడం గొప్ప నిర్ణయం అన్నారు.రాష్ట్రంలో దివ్యాంగులకు ఆసరా పెన్షన్ మరో వెయ్యి రూపాయలు పెంచడంతో రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులు సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు.ఇప్పటికే దివ్యాంగులకు ఆసరా పెన్షన్ అందిస్తున్న రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర నిధి మొదటి స్థానంలో ఉన్నదని ఎమ్మెల్యే అన్నారు.తాజా పెంపుతో దివ్యాంగుల పెన్షన్ మొత్తం రూ.4,116 రూపాయలకు చేరుకుంది దీనితో దివ్యాంగుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి అన్నారు.సీఎం కేసీఆర్ మానవీయ పాలనకు ఇదొక నిదర్శనమని అన్నారు , దివ్యాంగులు అవసరాలు తెలుసుకొని దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5,40,000 మంది దివ్యాంగులకు నెలకు 3,016, ద్వారా నెలకు 180 కోట్లు సంవత్సరానికి రూ.1800 కోట్లు ఖర్చు చేస్తున్నదని అన్నారు.ఒక పెన్షన్ నే కాకుండా వికలాంగుల సహకార సంస్థ ద్వారా అనేక సహాయ ఉపకారణాలు ఉచితంగా అందిస్తూ దివ్యంగుల కోసం రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్నారు అన్నారు.తాజాగా



పెంచిన రూ.1116/పెన్షన్ రాష్ట్రంలో దివ్యాంగులకు మరింత ఆర్థిక భరోసా అందించిందని, దీనితో దివ్యాంగులలో నూతన ఉత్సాహం వెలివేరిసింది అ న్నా ర ు . వా రి లో ఆత్మవిశ్వాసం మనో నిబ్బరం పెరిగింది అని సీఎం కేసీఆర్ కి దివ్యాంగుల సమాజం ఎల్లప్పుడు కృతజ్ఞతతో ఉంటుంద అన్నారు. దేశంలో 28 రాష్ట్రాలు ఉంటే ఏ రాష్ట్రంలో కూడా ఇంత మొత్తం పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం లేదు దేశ ప్రధాని మోదీ సొంత రాష్ట్రంలో కూడా దివ్యాంగులకు ఇచ్చేది కేవలం రు.1000/మాత్రమే ఇస్తున్నారు ఏ రాష్ట్రంచచలో ఇంత మొత్తం ఇస్తలేరు.తెలంగాణ రాష్ట్రంలో గడిచిన తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్ దివ్యాంగుల పెన్షన్ కోసం 10 వేల కోట్ల పైగా వెచ్చించడం దివ్యాంగుల సంక్షేమ విషయంలో సీఎం కేసీఆర్ కి ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు.రాష్ట్రంలో తెలంగాణ ప్రతిఫలాలు ప్రతి గడపగడపకు సంక్షేమ ఫలాల రూపంలో అన్ని వర్గాలకు సీఎం కేసీఆర్ చేరవేస్తున్నారు అని తెలిపారు..

# ఫీజుల నియంత్రణ చట్టాన్ని చేయాలి

**ఇల్లందు, జూన్ 10(మనం న్యూస్) :** ఇల్లందు పట్టణ పరిధిలోని ఎల్లన్న విజ్ఞాన భవన్లో శనివారం పిడిఎస్యు భద్రాద్రి కొత్తగూడెం డివిజన్ ముఖ్య నాయకుల సమావేశం ఎనగంటి వంశీ వర్ధన్ అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో పిడిఎస్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే సంధ్య కాంపాటి పృథ్వీలు పాల్గొని మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని చేయాలని గుర్తింపు లేని ప్రైవేట్ విద్యాసంస్థలను తక్షణమే రద్దు చేయాలని పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె. సంధ్య కాంపాటి పృథ్వీ ప్రభుత్వాన్ని డిమాండ్




చేశారు.ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్ళలో ఫీజుల మోత మోగిపోతుందని ఇది విద్యార్థుల తల్లిదండ్రులకు భారంగా మారుతున్నా విద్యాశాఖ అధికారులు కానీ ప్రభుత్వం గానీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనియమని వారు అన్నారు.ఫీజులను కట్టడి చేస్తామంటూ తొమ్మిదేళ్ల నుంచి చెబుతున్న మాటలను ప్రభుత్వం ఆచరణలో పెట్టడం లేదని తిరుపతిరావు కమిటీ అంటూ కొన్ని రోజులు, మంత్రుల కమిటీ అంటూ కొన్ని రోజులు ప్రభుత్వం కాలయాపన చేస్తుంది తప్ప ఫీజుల నియంత్రణ చట్టాన్ని చేయడం లేదని వారన్నారు. అడ్మిషన్లకు వెళ్లిన తల్లిదండ్రులకు ఫీజులు చూస్తే దిమ్మ తిరిగిపోతుందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు,బూట్లు,టై, బెల్ట్ వరకు ఇష్టం వచ్చిన రేటు పెట్టి అమ్ముతున్నారని వారు అన్నారు. స్కూళ్లకు మౌలిక సదుపాయాలు లేకపోయినా సేఫ్టీ లేనటువంటి ప్రదేశాలలో స్కూళ్లను నియమించినా అధికారులు అనుమతులు ఎందుకు ఇస్తున్నారని వారు ప్రశ్నించారు. తక్షణమే ఫీజు నియంత్రణ చట్టాన్ని చేయాలని గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యనగంటి వంశవర్ధన్,పార్థసారథి,సాయి, గంగాధర గణేష్,ఉదయ్, సుమిత్ర,మహేష్ తదితరులు పాల్గొన్నారు...

# మనం మహబూబాబాద్



## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న హ్యూమన్ రైట్స్ చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి

**పెద్దవంగర, జూన్ 10, (మనం న్యూస్) :** మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్యదర్శి శివరాత్రి మురళి సంధ్య దంపతుల కుమార్తె ట్విన్సి మొదటి పుట్టినరోజు వేడుకలు పోలేపల్లి గ్రామంలో జరగగా, ఈ వేడుకకు నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి మరియు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుల్లపల్లి సదానందం పాల్గొని అక్షింతలు వేసి దీవించారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, కో ఆప్షన్ సభ్యులు కేశబోయిన మల్లయ్య, సీనియర్ నాయకులు ఎర్రగొర్ల రమేష్, బంద్ సత్యనారాయణ, వల్లపు సంతోష్ కుమార్, బెడద వెంకన్న, తురక విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు

**పెద్దవంగర, జూన్ 10, (మనం న్యూస్) :** మండలంలోని వడ్డెకొత్తపల్లి బొత్తల తండాకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త మాలోత్ రమేష్ విజయ దంపతుల వివాహ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ యన్. సుధాకరరావు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్ఎసిఎస్ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, పాక్స్ డైరెక్టర్ భానోత్ వెంకన్న, రైతు కోఆర్డినేటర్ మల్లికార్జున చారి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుమార్, వార్డు సభ్యులు దంతాలపల్లి జనార్ధన్ తదితరులు ఉన్నారు.

# 12న ఇల్లందులో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో టూ కే రన్

## డి.ఎస్.పి రమణమూర్తి

**ఇల్లందు, జూన్ 10 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సబ్ డివిజన్ పోలీస్ అధికారులు సోమవారం ఉదయం 6 గంటలకు గోవింద్ సెంటర్ నుండి జగదాంబ సెంటర్ వరకు నిర్వహించే



2కే రన్ నిర్వహిస్తున్నటుల డిఎస్పి రమణమూర్తి తెలిపారు. ఇల్లందు పట్టణ ప్రజలు,పరిసర ప్రాంత ప్రజలు, యువత అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.